॥ " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన ॥ 12.11.2020 ॥

01. పల్లవి : జయలక్ష్మి వరలక్ష్మి సంగ్రామ వీరలక్ష్మి ।
ప్రియురాలవై హరికి బెరసితి వమ్మ ॥ ॥ జయలక్ష్మి ॥

02. చరణం : పాల జలనిధిలోని పసనైన మీగడ ।
మేలిమి తామెరలోని మించు వాసన ।
నీలవర్ణు నురముపై నిండిన నిధానమవై ।
ఏలేవు లోకములు మమ్మేలవమ్మ ॥ ॥ జయలక్ష్మి ॥

03. చరణం : చందురు తోడబుట్టిన సంపదల మెరుగవో ।
కందువ బ్రహ్మలగాచే కల్పవల్లివో ।
అందిన గోవిందునికి అండనే తోడు నీడై ।
వుందానవు మా యింటనే వుండవమ్మా ॥ ॥ జయలక్ష్మి ॥

04. చరణం : పదియారు వన్నెలతో బంగారు పతిమ ।
చెదరని వేదముల చిగురు బోడి ।
ఎదుట శ్రీ వేంకటేశు నిల్లాలవై నీవు ।
నిధుల నిలిచే తల్లి నీవారమమ్మ ॥ ॥ జయలక్ష్మి ॥

- - -